# మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలి



- సీఎంని కలిసిన జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**నర్సాపూర్ సెప్టెంబర్ 16 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంత రావు,మంగళవారం జూబ్లీహిల్స్ తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు పార్టీ బలోపేతం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహరచన పై చర్చించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాలు సాధించాలని, కచ్చితంగా మెదక్ జిల్లా పరిషత్ గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు అని అన్నారు జిల్లాలో ఇటీవల కురిసిన బారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు, పంటలకు కొత్త విద్యుత్ స్తంభాలకు, విద్య,వైద్య రంగాలకు జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించాలని మెదక్ జిల్లా రాజన్న సిరిసిల్లలో జోన్ లో ఉండడం వలన జిల్లాలోని విద్యార్థులకు నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం చేపట్టే నియామకాలలో ఉద్యోగుల పదోన్నతులలో తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపడానికి కృషీ చేయాలని కోరారు ఈ విషయం పై సానుకూలంగా స్పందించారని అన్నారు అలాగే ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పట్టణ స్థాయి కార్యకర్తలకు శిక్షణ,బూత్ కమిటీల పునర్వ్యవస్థీకరణ,వంటి అంశాలపై చర్చించారని జిల్లాలో పార్టీ నాయకుల కార్యకర్తల మధ్య ఐక్యతను పెంపొందించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు అని అన్నారు ఈ సమావేశంలో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ తదితరులు ఉన్నారు

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

- హౌసింగ్ ఏఈ రియాజ్

**చేగుంట, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):** చేగుంట మండలం చందాయిపెట్ గ్రామంలో క్షేత్రస్థాయిలో ఇందిరమ్మండ్ల పురోగతి పర్యవేక్షించిన చేగుంట హౌసింగ్ ఏఈ రియాజ్ ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ.. గ్రామంలో 30 మంది లబ్దిదారులకు ఇండ్లు మంజూరు గాక 23 మంది రబ్దిదారులు వివిధ స్థాయిలో ఇండ్ల నిర్మాణం జరిగిందని, చాలామందికి వారి వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని , గ్రామంలో 100% ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సాధించాలని దానికి ప్రజలు పంచాయతీ కార్యదర్శికి సహకరించాలని అన్నారు, తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరిత గతిన నిర్మించుకోవాలని ,



ప్రభుత్వం దశలవారీగా బిల్లులు జమ చేయడం జరుగుతుందని,పేదవారి సొంతింటి కల నెరవేర్చుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఎల్లమేశ్వర్ సాజీద్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు..

# కష్టపడ్డ కార్యకర్తలకు స్థానిక ఎన్నికల్లో న్యాయం చేయాలి



- సీఎంకు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ నాయకులు

**మనోహరాబాద్, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని మండలంలోని కాళ్ల కల్ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మద్దూరి నాగరాజు గౌడ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగులపల్లి వెంకటరెడ్డి తో కలిసి హైదరాబాదులోని సీఎం నివాసంలో నాగరాజ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న కార్యకర్తలను, నాయకులను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికలలో టికెట్లు పంపిణీ చేసి న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరామని నాగరాజు గౌడ్ తెలిపారు. అలాగే కాళ్ళకల్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని సీఎం ను కోరామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి అహర్నిశలు పార్టీ కోసం శ్రమించే కార్యకర్తలను, నాయకులను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగు న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారని నాగరాజు గౌడ్ తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా

- కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నదీమ్ హసన్ అలీ



**చేగుంట, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్) :** చేగుంట మండలం వడియారం గ్రామంలో ఇటీవలే మరణించిన పెర్మల్ల పెద్ద యాదరి విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి , మీ కుటుంబాన్నికి అండగా ఉంటానంటు భరోసా కల్పిస్తూ,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానకి 50కేజీ బియ్యం అందచేశారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ , దుబ్బాక యువజన అసెంబ్లీ అధ్యక్షులు సైయాద్ హుస్సేముద్దీన్ , మండల్ యువజన అధ్యక్షులు మోహన్ నాయక్ , నాయకులు రఘు , మామిడ్ల బాలయ్యా , ముకుందాం గౌడ్ , కిష్టయ్యా , గణేష్ , చిన్న బాలయ్యా , పెర్మండ్ల రాములు , గుండ్ల సత్తి , చిన్న యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఇంజనీర్లకు సన్మానం




**నర్సాపూర్ సెప్టెంబర్ 16 (సిరి న్యూస్) :** ఇంజనీరింగ్ డే టీచర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నర్సాపూర్ పట్టణంలో లయన్స్ క్లబ్ భవనంలో నియోజకవర్గంలో ఉన్న ఉత్తమ ఉపాధ్యాయులు ఇంజనీర్లు వారు చేసిన సేవలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ వీరి సేవలు దేశ అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాఘవేంద్రరావు మాజీ అధ్యక్షులు జైపాల్, అశోక్, బుచ్చేష్ యాదవ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కరాటేలో గోల్డ్ మెడల్స్



**మెదక్ సెప్టెంబర్16 (సిరిన్యూస్) :** జాతీయ స్థాయి కరాటే పోటీలలో మెదక్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారని రెంజుకి షోటోకేన్ కరాటే వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ కరటే మాస్టర్ నగేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 14,15 తేదీలలో ముంబైలోని బివ్వండిలో జాతీయస్థాయి కరాటే పోటీలు జరిగాయని అన్నారు.ఈ పోటీలను బ్రేవైస్ యూత్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్సఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పోటీలలో మెదక్ పట్టణానికి చెరదిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి బ్లాక్ బెల్ట్ విభాగంలో అండర్ 13 స్వరూప్ సింగ్, అండర్ 16 అబ్దుల్లా,అండర్ 17 సూరజ్ లు కుమిటీ విభాగంలో గోల్డ్ మెడల్స్ తో పాటు చాంపియన్షిప్స్ కూడా గెలుచుకున్నారని పేర్కొన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ రాజా రామ్,కరాటే మాస్టర్ కేశవ్ లు విద్యార్థులను అభినందించి మోడల్స్ అందచేసారని తెలిపారు.